జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 5-6-2025 పేజీలు : 5

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

- ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా...
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

5





# చేనేత బతుకుల్లో చిరునవ్వులు..

5 లో..

సిరిసిల్ల : చేనేత మగ్గం సడుగులు విరగడంతో వృద్ధులకే పరిమితమై పోయింది. ఇప్పటికే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో యువకులు మరమగ్గాల వైపు అడుగులు వేసినా కొందరు యువకులు చేనేత మగ్గంపై ప్రయోగాలు చేస్తున్నారు. అగ్గిపెట్టెలో అమిరే చీర, ఉంగరంలో, దబ్బనంలో దూరే చీరలు, పట్టు వస్త్రాలను నేస్తున్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఒకప్పుడు రంగుల రంగుల చీరలు, దోవతులు, పంచెలతో కళకళలాడిన చేనేత మగ్గాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. చేనేత కార్మికులు మరమగ్గాలపైనే ఆధారపడుతున్నారు. మిగిలిన కొద్ది మంది కార్మికులు చేనేత మగ్గాన్ని నమ్ముకున్నా సరైన కూలీ లేక ఉపాధి కరువై కాలం వెల్లదీస్తున్నారు. ఈక్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కొత్త పథకాలను తీసుకవస్తోంది. అభయహస్తంలో పొదుపు నిధి, బీమా, భరోసా పథకాలను ఒక గూటికి తీసుకురాగా, తాజాగా చేనేత కార్మికుల కోసం నేతన్నకు భరోసా పథకాన్ని అందిస్తోంది.

## మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి
- హుజూరాబాద్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ వెంటనే ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన

కరీంనగర్ బ్యూరో, జూన్ 04, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు.



2

## బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 120 మంది బాలికలకు నెల రోజులు పైగా ఎన్టిపిసి ద్వారా వర్క్ షాప్ నిర్వహణ
- ఎన్టిపిసి సంస్థ చేసే మంచి పనులు ప్రజలకు చేరేలా కార్యాచరణ
- ఎన్టిపిసిలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

3




ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి) జూన్ -04: బాలిక సాధికారత వర్క్ షాప్ లో పాల్గొన్న 120 మంది బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టిపిసి ఈడిఎం ఆడిటోరియంలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్టిపిసి సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాల పాటు నిర్విరామంగా ప్రజలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి విజయవంతంగా చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేయడం పట్ల తనకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

# మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి- టీఫా స్కాన్ మిషన్ కొనుగోలు అంశాన్ని పరిశీలించాలి
- హుజురాబాద్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ వెంటనే ప్రారంభించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శన





**కరీంనగర్ బ్యూరో, జూన్ 04, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. డయాలసిస్ కేంద్రం, ఐసీయూ, వార్డులు, ఓపి విభాగం సందర్శించారు. నవజాత శిశువుల వార్డు సందర్శించి పిల్లలకి వచ్చిన సమస్యల గురించి తెలుసుకున్నారు. లేబర్ రూమ్, వార్డులు పరిశీలించి గర్భిణీ బాలింతలతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవం ప్రాధాన్యతను అక్కడి మహిళలకు వివరించారు. ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్పుకోవాలని అన్నారు. అప్తమాలజిస్ట్, రేడియాలజిస్ట్, డెంటిస్ట్ వంటి విభాగాల వారీగా ఓపి సంఖ్యను పరిశీలించారు. నెలవారి నివేదికలను సమీక్షించారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో వేల రూపాయలు ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేయడం దురదృష్టకరమని అన్నారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. నవజాత శిశువులు, పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ క్యాంపును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి క్యాంపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 50 వేల రూపాయల ఖరీదు చేసే 47 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం మహిళల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. 108 సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన సౌకర్యాలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి సి హెచ్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో చందు, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.

# భీమ్ వార్ ఆధ్వర్యంలో మాలల విద్య వైద్యం ఎంపవర్మెంట్ పై అవగహాన సదస్సు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి, జూన్ 04, :** భీమ్ వార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నీరుడి ప్రశాంత్ ఆధ్వర్యంలో మాలల విద్య, వైద్యం, ఎంపవర్మెంట్ ఆర్థిక స్థితిగతుల అవగహాన సదస్సులో భాగంగా గత 10 రోజుల నుండి వివిధ జిల్లా పర్యటన చేస్తూ బుధవారం రోజున మంథని మండలం,ఎక్లాస్ పూర్ గ్రామంలో మాల యువకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశిస్తూ మాలలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని దానికి సంబంధించిన అవగాహన, చైతన్యం పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగినది. మాల యువతి, యువకులకు రాజ్యాంగ బద్దంగా సంక్రమించే అన్ని విషయాల్లో భీమ్ వార్ సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. మాలల విద్య, వైద్యం, ఎంపవర్మెంట్ కోసం భీమ్ వార్ సంఘం ముందుండి పోరాటం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగినది. గ్రామ గ్రామాన ప్రతి ఒక్క మాల యువతి, యువకులు ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో భీమ్ వార్ రాష్ట్ర ఇంచార్జీ ఆర్ల జ్ఞాని, పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ జంజర్ల సుదర్శన్, ఎక్లాస్పూర్ గ్రామానికి సంబంధించిన మాల కుల సంఘం మరియు మాల అఖిల పక్షం నాయకులు ఆర్ల నారాయణ, జంజర్ల శేఖర్, జంజర్ల రమేష్, రాధారపు నితీష్, జంజర్ల శైలెందర్, ఆర్ల విఖిల్, పసరగొండ నరేష్, జంగం శివ కుమార్, జంజర్ల ప్రభుదాస్, రాధారపు శ్రీకాంత్, జంగిడి కిరణ్, ఆర్ల,భాస్కర్, జంగిడి నరేష్, ధంకా సిద్దు, రాదండి సాయి కల్యాణ్, జంజర్ల రాములు, రాదండి చంద్రు, బుర్రి శంకర్ లు పాల్గొన్నారు.

# పూరీలో ఈగలు

**మయూరా హెూటల్ లో పరిశుభ్రత లోపం...**

**ఈగే కదా!%-% హెూటల్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి పై ప్రజలు ఆగ్రహం**

**స్పందించని మున్సిపల్ సిబ్బంది...అసిస్టెంట్ కమిషనర్ వ్యాఖ్యలు దుమారం**









**కరీంనగర్ బ్యూరో, జూన్ 04, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ బస్టాండ్ సమీపంలోని ప్రముఖ మయూరా హెూటల్ పరిశుభ్రతపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఉదయం టిఫిన్ కు హెూటల్లోకి వెళ్లిన భగత్ నగర్ కు చెందిన భాస్కర్,శ్రీను కుటుంబంతో కలిసి పూరీ ఆర్డర్ చేయగా, అందిన పూరీ కర్రిలో చనిపోయిన ఈగలు దర్శనం ఇచ్చాయి. ఈ దృశ్యాన్ని చూసి కంగుతిన్న కస్టమర్లు హెూటల్ సిబ్బందిని నిలదీయగా, "ఈగే కదా!" అంటూ నిర్లక్ష్యంగా స్పందించారు. ఈ ఘటనను మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జక్కుల సువార్త దృష్టికి తీసుకెళ్లిన కస్టమర్లకు, "ఈ విషయాన్ని పత్రికలో వేయించండి" అంటూ ఆమె చెప్పినట్టు సమాచారం. ప్రజల ఆరోగ్యాన్ని ఉద్ధరంగా తీసుకుంటున్న అధికారుల వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లిన యువకులు ఉదయం 11:30 అయినా అక్కడ ఒక్క సిబ్బంది కనిపించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే సంఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన సమయంలో మునిసిపల్ సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అధికారుల నిర్లక్ష్యం, హెూటల్ నిర్వాహకుల బాధ్యతారాహిత్యంపై కరీంనగర్ ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహావేశం వ్యక్తమవుతోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# శభాష్ కరీంనగర్ రూరల్ పోలీస్

**సంవత్సరం క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత**



**కరీంనగర్ క్రైం,మే జూన్ 04 ,ప్రజాజ్యోతి:** సంవత్సరం క్రింద సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి, అట్టి ఫోన్ రికవరీ చేసి బాధితుడికి అప్పగించి శభాష్ అని కరీంనగర్ రూరల్ పోలీస్ విశ్వా తేజ ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు,కరీంనగర్ తీగలగుట్టపల్లి చెందిన కాటా అజయ్ అనే వ్యక్తి 2024 జూన్ లో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా కరీంనగర్ రూరల్ పోలీస్ విచారణ నిర్వహించి అట్టి మొబైల్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేసి సంబంధిత బాధితుడికి బుధవారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు,ఈ సందర్భంగా సెల్ ఫోన్ రికవరీకి విశేషంగా కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వా తేజని సీఐ అభినందించారు,

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలకు హాజరైన ప్రణవ్ బాబు



వీణవంక జూన్ 4:(ప్రజాజ్యోతి):వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్లమ్మ తల్లి పట్నాలకు హాజరై,ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు.గౌడ కులస్తులు మహిళలు ప్రణవ్ బాబును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల డిలిమిటేషన్‌పై అనేక డౌట్స్!

**ఇంటి నంబర్లు , హద్దుల పై స్పష్టత ఇవ్వాలి...**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**

కరీంనగర్ బ్యూరో, జూన్ 04 (ప్రజాజ్యోతి): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోడివిజన్ల డిలిమిటేషన్ పై అనేక డౌట్స్ ఉన్నాయని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం క రీ ం న గ ర్ లో ఆ య న మాట్లాడుతూకరీంనగర్ నగరపాలక సంస్థ లో లోగడ ఉన్న 60 డివిజన్లను 66 డివిజన్లుగావిభజిస్తూ రూపొందించిన ముసాయిదా పై అనేక సందేహాలు, అనుమానాలు ఉన్నాయని తెలిపారు. ఇంటి నెంబర్లు , హద్దుల విషయంలో ప్రస్తుతం రూపొందించిన ముసాదాలో ఇంటి నంబర్లు , హద్దులు ఏ ప్రాతిపదికన ఏర్పాటు చేశారో అర్థం కాకుండా గందరగోళంగా ఉందన్నారు. అందుకే మున్సిపల్ అధికారులు రూపొందించిన ముసాయిదా జాబితా పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డివిజన్ల విభజన మొదలుకొని, కొన్ని డివిజన్లో అత్యల్పంగా , మరికొన్ని డివిజన్లో అధికంగా ఓటర్లను ఎందుకు చూపెట్టారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు . డివిజన్లో విభజన , ఓటర్ల సంఖ్య పై శాస్త్రీయంగా జరిగిందా అనే విషయంపై ప్రజలందరికీ అనుమానాలు ఉన్నాయని , దీన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపైనే ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని నగర ప్రజలందరికీ ఉన్న అనుమానాలను నివృత్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ

కరీంనగర్ బ్యూరో, జూన్ 04, (ప్రజాజ్యోతి):



సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు సుడా స్టాఫ్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ట సంతోష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు సుడా స్టాఫ్ వేడుకలు జరిపారు.

# బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-120 మంది బాలికలకు నెల రోజులు పైగా ఎన్టిపిసి ద్వారా వర్క్ షాప్ నిర్వహణ**

**-ఎన్టిపిసి సంస్థ చేసే మంచి పనులు ప్రజలకు చేరేలా కార్యాచరణ**

**-ఎన్టిపిసిలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఎన్టిపిసి,,(ప్రజా జ్యోతి) జూన్ -04: బాలిక సాధికారత వర్క్ షాప్ లో పాల్గొన్న 120 మంది బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకాంక్షించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టిపిసి ఈడిఎం ఆడిటోరియంలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్టిపిసి సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాల పాటు నిర్విరామంగా ప్రజలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి విజయవంతంగా చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేయడం పట్ల తనకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎన్టిపిసి సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, ఉన్నత అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 క్రింద 120 మంది బాలికలకు 30 రోజుల పాటు శిక్షణ అందించారని తెలిపారు. బాలికలు శిక్షణ ముగిసిన తర్వాత మంచి ఆత్మవిశ్వాసం స్పష్టంగా తెలుస్తోందని, ఇట్టి మార్పు సాధ్యం చేసిన ఎన్టిపిసి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ను పూర్తి చేసుకున్న బాలికలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రాబోయే 5,10 సంవత్సరాల తర్వాత 120 మంది బాలికలు గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బాలికలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ప్రతి రోజూ రెగ్యులర్ గా లక్ష్యం వైపు కొంత సమయం సాధన చేయాలని అన్నారు వర్క్ షాప్ విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఎన్టిపిసి సంస్థ అనేక మంచి పనులు చేస్తుందని, వీటికి విస్తృత ప్రచారం కల్పించాలని, అదే విధంగా ప్రజలలో ఎన్టిపిసి ఏం చేయడం లేదు అనే అభిప్రాయాన్ని తొలగించేందుకు కృషి చేయాలని, మనం చేసే మంచి పని ప్రజలకు చేరడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టి.పి.సి.ఈ.డి చందన్ కుమార్ సామంత, రాఖీ సమంత బిజోయ్ కుమార్ సిక్దర్ ,సింగ రాయ్, బాబర్ సలీం పాషా, ప్రవీణ్ చౌదరి వేముగంటి యుగేందర్ రావు సి ఎస్ ఆర్-హెచ్ ఆర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి వచ్చే రోగులతో మన ప్రవర్తన మర్యాదగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి**

**-ఆసుపత్రి సిబ్బంది హాజరు బయోమెట్రిక్ ద్వారా పర్యవేక్షించాలి**

**-టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన ఆసుపత్రి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**-మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ -04: ఆరోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకులతో మన సిబ్బంది ప్రవర్తన మర్యాదగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని కలెక్టర్ తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చాలని లేని పక్షంలో, పారిశుధ్య కాంట్రాక్టర్ చెల్లింపులు నిలిపి వేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల తో సిబ్బంది చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు సమాచారం అందుతుందని, పని తీరు మార్చుకొని పక్షంలో వేటు వేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి విధులకు డాక్టర్లు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని, రెగ్యులర్ గా వైద్యుల హాజరు వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు.మంథని ఆసుపత్రి వచ్చే ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని అన్నారు. మాతా శిశు ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలో విశ్వాసం కల్పించేలా మనం పని చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణంలో 26 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఆసుపత్రి అవసరమైన భూమి వైద్య శాఖకు బదలాయింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి పనులు వర్షా కాలం లోపు ఒక బ్లాక్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న నిరుపేద సొంతింటి కల





### మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా

కోనరావుపేట:జూన్ 4.(ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పునాది పడింది మండలంలోని ఎగలాస్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు మంగలి రిబ్కా వేములవాడ ఎల్లవ్వ ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ సకలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క హామీని నెరవేస్తుందన్నారు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మరింత మండలాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని అన్నారు లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్ల నిర్మాణాన్ని చేపట్టాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నరూ.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 65 మంది లబ్దదారులకు 28 లక్షల 48 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

### -అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది-కాంగ్రెస్ సర్కారులో అవినీతికి తావు లేదు..

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 4:

ఓదెల మండలం, గుండ్లపల్లి గ్రామంలో బుధవారం రోజున ?8,00,000 /- రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణల కోసం స్థానిక నాయకులతో శంకుస్థాపన చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి నూతన ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ఈ గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 15 ఇండ్లకు ముగ్గురు పోయడం జరిగింది అన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ కింద 8 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. 15 నెలల కాలంలోనే ఈ గ్రామంలో 40 లక్షలతో సిసి రోడ్లు కు నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ నిర్మాణాలు కూడా చేపడుతామన్నారు. దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది అన్నారు. 17 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు, ఇండ్లు, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇంతవరకు నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. శానకొండ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద 42 ఇళ్ల వరకు బేస్ మెట్టు కాగా వారందరికీ లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇల్లు కట్టుకున్న వారికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుంది అన్నారు. నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు. ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుంది అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా ఈ వేసంగి ఘనైనమైన వరి పంట పండించిన రైతులకు 10 నుంచి 15%ఎ%వేల రూపాయలు అదనపు లాభం వచ్చిందన్నారు. ఈ వేసవిలో సన్న ధాన్యం పండించిన రైతులకు 31కోట్లు ఆపైన రూపాయలు ఈ వారం రోజుల్లో ప్రభుత్వం బోనస్ వేస్తుంది అన్నారు. ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు అదనంగా వడ్లకు ధర పెంచింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పుప్పాల శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి,పడాల రాజు, సింగిల్ విండో అధ్యక్షులు ఆళ్ల సుమన్ రెడ్డి, ఆకుల మహేందర్, చీకట్ల మొండయ్య, రెడ్డి రజినీకాంత్, సాగర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడి చేసిన ఎస్సై, కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలి

### - టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇన్చార్జి తిప్పారపు సంపత్



సైదాపూర్, జూన్ 4, ప్రజా జ్యోతి :

దళిత యువకుడు మహేందర్ పై దాడికి పాల్పడిన ఎస్సై భార్గవ్ తో పాటు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయాలని టి పి సి సి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సైదాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మహేందర్ పై సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, కానిస్టేబుళ్లు దాడి చేసినట్లు సాక్ష్యాధారాలతో నిరూపించినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేవలం సి పి కి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తీవ్రంగా గాయపడే విధంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఎస్సై భార్గవ్ తో పాటు కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారం రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మారెపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంతం మాదిగ, అంద వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది కొత్తూరి రమేష్, టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, న్యాయవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ త్రాగు నీటి సరఫరా

# కలుషితం కావడం లేదు

### అదనపు కలెక్టర్ డి.వేణు

- -కబ్జాకు గురైన 70 ఎకరాల రికవరీకి చర్యలు
- -అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన చేపల చెరువు నిర్మూలిస్తాం
- -మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని ఎన్.పి.డి.సి.ఎల్. కు ఆదేశం
- -ఎల్లంపల్లి ప్రాజెక్టు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ -04:** ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మహా నగరానికి సరఫరా చేసే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్దాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ , సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే త్రాగు నీటి ముందుగా హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్ కు పంపే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్ధాలు కల్వడం లేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన త్రాగునీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.నీటిపారుదల శాఖ కు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా కు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్ పాండ్) వేసినట్లు గమనించామని, ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారి పై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని, మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్.పి.డి.సి.ఎల్.కు సమాచారం అందించారని, అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, అంతర్గాం తహసిల్దార్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు, ఈఈ నీటిపారుదల శాఖ. రామగుండం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 04:**

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో మామిడాల శంకర్ (హోంగార్డు) అనారోగ్యంతో మరణించగా 11 వ రోజు కుటుంబాన్ని పరామర్శించి మనోధర్యాన్ని కల్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గౌరవ శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెల్లి తగు న్యాయం చేస్తానని చనిపోయిన శంకర్ కుటుంబానికి మనోధర్యం కల్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు వారి వెంట మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ మొలుగూరి రాజు,బిసి సెల్ అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి మామిడాల విజయ్ కూచన రఘు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

- - ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...
- - ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ...
- - ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా...
- - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





**కోరుట్ల జూన్ 04 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల పట్టణ జివస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన పోసిటింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బతుకుల్లో చిరునవ్వులు..

**సిరిసిల్ల :** చేనేత మగ్గం సడుగులు విరగడంతో వృద్ధులకే పరిమితమై పోయింది. ఇప్పటికే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో యువకులు మరమగ్గాల వైపు అడుగులు వేసినా కొందరు యువకులు చేనేత మగ్గంపై ప్రయోగాలు చేస్తున్నారు. అగ్గిపెట్టెలో అమిరే చీర, ఉంగరంలో, దబ్బనంలో దూరే చీరలు, పట్టు వస్త్రాలను నేస్తున్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఒకప్పుడు రంగుల రంగుల చీరలు, దోవతులు, పంచెలతో కళకళలాడిన చేనేత మగ్గాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. చేనేత కార్మికులు మరమగ్గాలపైనే ఆధారపడుతున్నారు. మిగిలిన కొద్ది మంది కార్మికులు చేనేత మగ్గాన్ని నమ్ముకున్నా సరైన కూలీ లేక ఉపాధి కరువై కాలం వెల్లదీస్తున్నారు. ఈక్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కొత్త పథకాలను తీసుకవస్తోంది. అభయహస్తంలో పొదుపు నిధి, బీమా, భరోసా పథకాలను ఒక గూటికి తీసుకురాగా, తాజాగా చేనేత కార్మికుల కోసం నేతన్నకు భరోసా పథకాన్ని అందిస్తోంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణలో చేనేత వస్త్రాలను నాణ్యతతో తయారుచేయించడంతో పాటు ప్రత్యేక లోగోను ముద్రించి కార్మికులకు చేతినిండా ఉపాధిని అందించే దిశగా నేతన్న భరోసా పథకం నిలవనుంది. చేనేత అభయ హస్తంలో భాగంగా నేతన్నకు భరోసా పథకం మార్గదర్శకాలను విడుదల చేశారు. తెలంగాణ హైండ్లూమ్, టెక్స్టైల్, తెలంగాణ అథైటిక్ వీవ్స్ పేరిట ప్రత్యేక లోగోలు, క్యూఆర్ కోడ్‌లను ముద్రించనున్నారు. దీని ద్వారా చేనేత వస్త్రాలను ప్రత్యేకంగా గుర్తించే వీలు ఉంటుంది. నేతన్న భరోసా పథకంలో కార్మికులకు సంవత్సరానికి గరిష్టంగా రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహం కింద రూ.6 వేలు అందించనున్నారు. మరమగ్గాల వైపు ఉన్న సిరిసిల్ల కార్మికులు చేనేత మగ్గాల వైపు మళ్లించడానికి చర్యలు చేపట్టారు. చేనేత మగ్గాలపై పనిచేసే కార్మికులు ఫ్రీలూం, పనులుగా ఉన్న అద్దకం, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ తదితర అనుబంధ పరిశ్రమల్లో పనిచేసేవారు, తమ వార్షిక ఆదాయంలో చేనేత వృత్తిద్వారా కనీసం 50 శాతం పొందుతున్నవారు, వార్పుల నిర్దేశిత లక్ష్యంతో 50 శాతం కంటే ఎక్కువగా పూర్తి చేసిన నేత కార్మికులకు వేతన ప్రోత్సాహం కింద ఏడాదికి రెండుసార్లు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్, అక్టోబరు నుంచి మార్చి వరకు రూ.9 వేలు, అనుబంధ కార్మికులకు రూ.3 వేలు జమ చేస్తారు. మొదటి విడతలో 50 శాతం పని పూర్తిచేయని కార్మికులకు రెండో విడతలో ప్రోత్సాహం చెల్లిస్తారు.